క్లుప్తంగా

సెల్‌ఫోన్లను జాగ్రత్తగా పెట్టుకోండి

స్టేషన్ మహబూబ్‌నగర్: సెల్‌ఫోన్ల వాడకం దారులు వాటిని జాగ్రత్తగా ఉంచుకోవాలని స్థానిక వన్‌టౌన్ సీఐ ఎం.అప్పయ్య కోరారు. జిల్లా కేంద్రంలోని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కూరగాయల మార్కెట్, క్లాక్ టవర్ తదితర ప్రదేశాలకు చెందిన పలువురు పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను రికవరీ చేసి బుధవారం స్టేషన్‌లో సంబంధిత వ్యక్తులకు అందజేశారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

భూత్పూర్: పట్టణంలో గురువారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డికి జిల్లా స్వీపర్ల సంఘం, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు వినతి పత్రాలు అందజేశారు. 40 ఏళ్లుగా స్వీపర్లు పని చేస్తున్నా పర్మినెంట్ చేయలేదని వాపోయారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్. చంద్రాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు, నర్సింలు, చెన్నమ్మ, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు సౌకర్యం కల్పించాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): జిల్లాకేంద్రం ఎనుగొండలో ఉన్న పీఎంశ్రీ కేంద్రీయ విద్యాలయానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. బుధవారం స్కూల్ యాజమాన్యానికి వినతి పత్రం సమర్పించారు. ప్రధానరోడ్డు నుంచి మూడు కిలోమీటర్ల దూరంలో స్కూల్ ఉందని అన్నారు. అక్కడికి వెళ్లే దారి మొత్తం మట్టి రోడ్డు కావడంతో వానకు గుంతలు ఏర్పడి బురదమయమైందన్నారు. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోయారు. సమస్య పరిష్కరించాలని కోరారు. వెంటనే స్కూల్ పేరెంట్స్ కమిటీని వేయాలని అన్నారు. కార్యక్రమంలో కొప్పుల శ్రీను, వెంకటరెడ్డి, నందు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం

అడ్డాకుల: మండలంలోని పొన్నకల్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తూ ఇటీవల బదిలీపై వెళ్లిన వారికి బుధవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సంజీవరెడ్డి, ఆంజనేయులు, శ్యాం, వాణి, శ్రీనివాసులును సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. అదేవిదంగా మాజీ ఎంపీపీ నాగార్జున్‌రెడ్డి 179 మంది విద్యార్థులకు తన సొంత డబ్బులు రూ.60వేలతో కొనుగోలు చేసిన షూలను పంపిణీ చేశారు. హెచ్‌ఎం వెంకటేష్, ఉపాధ్యాయులు రవినాయక్, జనార్దన్, జాకీర్, దొరబాబు, గ్రామస్తులు కొండా జగదీశ్వర్, దోనూరు లింగారెడ్డి తదితరులు ఉన్నారు.

పార్టీలకు అతీతంగా ఉద్యమిద్దాం



జడ్చర్ల టౌన్: మండలకేంద్రంలోని పులే – అంబేడ్కర్ చౌరస్తాలో బీసీసేన ఆధ్వర్యంలో ఘనంగా మండల్ డే నిర్వహించారు. బీపీ మండల్ చిత్రపటం ఏర్పాటు చేసి బీసీసేన రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయాదవ్ తదితరులు నివాళులు అర్పించారు. మండల్ సిఫారసుల అమలుకోసం పార్టీలకు అతీతంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. నాయకులు శేఖర్‌యాదవ్, నిరంజన్, నర్సింములు, శేఖర్, విజయ్‌కుమార్, గోనెల రాధాకృష్ణ, రాములు, శివశంకర్, సుధాకర్, నాగరాజులు పాల్గొన్నారు.

కొత్త రేషన్‌కార్డులు ఇవ్వాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): అర్హులైన వారికి వెంటనే కొత్తరేషన్ కార్డులు ఇవ్వాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా సమన్వయ కర్త బిచ్చారెడ్డి బుధవారం ఓ ప్రకటనలో కోరారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలకు రేషన్ కార్డును ప్రామాణికం చేయడంతో చాలామంది వాటికి అనర్హులవుతున్నారని వాపోయారు. కార్డులను వెంటనే ఇవ్వాలని అన్నారు.

చెస్‌బోర్డుల అందజేత

గండేడ్: ఫిలడెల్ఫియా తెలంగాణ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న చలోదోస్త్ ఖేలోచెస్ కార్యక్రమం ద్వారా ప్రతి పాఠశాలకు 5 చెస్‌బోర్డులను అందజేస్తున్నారు. బుధవారం మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలకు చెస్‌బోర్డులను పంపిణీ చేశారు. పీటీఏ వ్యవస్థాపకుడు రవి, లతా తెలంగాణలో సుమారు 100 పాఠశాలలకు చెస్‌బోర్డులను అందించినట్లు తెలిపారు. హెచ్‌ఎం జనార్దన్ మరియు తోటి ఉపాధ్యాయులు వారికి ధన్యవాదాలు తెలిపారు.





ఎఫ్‌సీఐ గోదాముల పక్కన రోడ్డు పరిస్థితి



లారీ ట్రాన్స్‌పోర్ట్ ఎదుట గుంతలతో ఇలా..



మహబూబ్‌నగర్ పట్టణం దాటాక కల్వర్టు వద్ద..



కోయిలకొండ క్రాస్ రోడ్డు వద్ద..

అడుగుకో గుంత

మహబూబ్‌నగర్ న్యూటౌన్: పాలమూరు నుంచి తాండూరు వెళ్లే రోడ్డు మడుగులను తలపిస్తోంది. అడుగుకో గుంత ఉండడం పైగా వాటిల్లో వర్షపు నీరు నిండడంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. కోయిల్‌కొండ క్రాస్ రోడ్డు నుంచి ఎఫ్‌సీఐ గోదాముల వరకు దారి మరీ అధ్వానంగా ఉంది. అధికారులు గానీ, పాలకులు గానీ ఇటు వైపు చూడటంలేదు. ఈ రోడ్డు గుండా నిత్యం రాకపోకలు సాగిస్తూ వేలాది మంది ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. రోడ్డుపై ప్రమాదాలు నిత్యకృత్యమవుతున్నాయి. ఈ నేపథ్యం ఇప్పటికైనా అధికారులు, పాలకులు బాధ్యత తీసుకుని బాగు చేయించాల్సిన అవసరం ఉంది.

కాటవరంలో పోలీసుల బందోబస్తు

అడ్డాకుల: కాటవరంనకు చెందిన పాలెం కొల్లంపల్లి హత్యకు గురైన నేపథ్యంలో బుధవారం గ్రామంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా ఆస్పత్రిలో శవపరీక్షలు జరిపించిన తర్వాత మంగళవారం రాత్రి మృతదేహాన్ని గ్రామానికి తీసుకొచ్చారు. అదేరోజు రాత్రి భూత్పూర్ సీఐ రామకృష్ణ, అడ్డాకుల ఎస్ఐ ఎం.శ్రీనివాస్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. అంత్యక్రియల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఉదయం నుంచి మధ్యాహ్నం అంత్యక్రియలు పూర్తయ్యే వరకు అడ్డాకుల, మూసాపేట ఎస్ఐలు ఎం.శ్రీనివాస్, పి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసులు పహారా కాశారు.

ఆయుర్వేద వైద్యంపై అపోహలొద్దు



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ లావణ్య

అడ్డాకుల: అయుర్వేద వైద్యంపై రోగులు అపోహలను వీడి దీర్ఘకాలిక వ్యాధులను సైతం దీని ద్వారా బాగు చేయించుకోవచ్చని వైద్యురాలు లావణ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీ ఆవరణలో ఉన్న హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌లో 55 ఏళ్ల వయసు పైబడిన వారికి బుధవారం వృద్ధాప్య వైద్య శిబిరం నిర్వహించారు. రక్తపోటు, షుగర్‌తో పాటు సాధారణ వైద్య పరీక్షలు చేశారు. 57 మంది వృద్ధులకు పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులను అందజేశారు. ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ లేకుండా ఆయుర్వేదం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులను నయం చేయవచ్చని అన్నారు. జిల్లా ప్రోగ్రాం అధికారి సురేష్, ఫార్మసిస్టు పుష్ప, కిరణ్ తదితరులు ఉన్నారు.

డెంగీ, మలేరియాపై అవగాహన అవసరం



సూచనలు చేస్తున్న అధికారులు

రాజాపూర్(బాలానగర్): ఈ సీజన్‌లో దోమల బారి నుంచి తప్పించుకునే ప్రయత్నం చేయాలని.. డెంగీ, మలేరియా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా వ్యవహరించాలని డిప్యూటీ డీఎం అండ్‌హెచ్‌ఓ శ్రీధర్‌రెడ్డి సూచించారు. బుధవారం బాలానగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో రోగులకు సరియైన వైద్యం అందుతుందా లేదా అంటూ వాకబు చేశారు. ఆస్పత్రిలో మందుల కొరత లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. దోమకాటుతో వచ్చే రోగాలపై గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

అన్నాసాగర్‌లో ఆలయ వార్షికోత్సవం



భూత్పూర్: అన్నాసాగర్‌లో బుధవారం విఘ్నేశ్వర, రాజరాజేశ్వర, సీతారామాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు, హోమం, పూర్ణాహుతి వేదపండితులు పవన్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. వివిధ మండలాలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రుణమాఫీ ఘనత కాంగ్రెస్‌దే



డ్రెయినేజీ క్లీన్ చేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

భూత్పూర్ : రుణమాఫీ ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం భూత్పూర్, పోతులమడుగు గ్రామంలో స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఉన్నత పాఠశాలల ఆవరణలలో మొక్కలు నాటారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. త్వరలో ఇందిరమ్మ కమిటీల ద్వారా నిరుపేదలైన వారికి రూ.5లక్షల చొప్పున ఇళ్లు నిర్మించుకోవడానికి నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా దేవరకద్ర నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. పట్టణ శాఖ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, మండల అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్ నర్సింహారెడ్డి, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత



జడ్చర్ల 9వార్డులో పర్యటిస్తున్న అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

సాక్షినెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా బుధవారం స్వచ్ఛదనం– పచ్చదనం కార్యక్రమం కొనసాగింది.

- జడ్చర్లలో అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ పర్యటించారు. వార్డుల్లో మురుగు కాల్వలను పరిశీలించారు. సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున అలసత్వం ప్రదర్శించకూడదని కమిషనర్ రాజయ్య, సిబ్బందికి సూచించారు.
- నాటే ప్రతి మొక్కను సంరక్షించుకునే బాధ్యత అందరిపై ఉందని కొకుంట్ల మండల ప్రత్యేక అధికారి భాస్కర్ అన్నారు. బుధవారం స్థానిక ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. తహసీల్దార్ ఎల్లయ్య, హెచ్‌ఎం మంజులత, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్‌రావు, సెక్రటరి బుచ్చన్న, నాయకులు పాల్గొన్నారు. ఎంపీడీఓ శ్రీనివాస్, సెక్రెటరీ వెంకట్రాములు, పుట్ట చంద్రమౌళి తదితరులు బల్సుపల్లి కార్యక్రమంలో పాల్గొన్నారు.
- హన్వాడ పరిధిలోని పెద్దర్పల్లిలో మండల ప్రత్యేకాధికారి, డీఆర్‌డీఓ నర్సిములు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తహసీల్దార్ కిష్ట్యానాయక్, ఎంపీడీఓ యశోదమ్మ పాల్గొన్నారు.
- మహమ్మదాబాద్ పరిధిలోని అన్నారెడ్డిపల్లిలో ఎంపీఓ నరేందర్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.
- నవాబుపేట పరిధిలోని సిద్దోటంలో ఎంపీడీఓ జయరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.
- మిడ్జిల్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. హెచ్‌ఎం మోహన్‌రెడ్డి, బాల్‌రాజ్, బసయ్య, శ్రీనివాసులు, ,కృష్ణకుమార్ పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూస్తాం



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: ప్రస్తుత వర్షాలకు ఎక్కడికక్కడ గుంతలు పడిన రోడ్లను తాత్కాలికంగా వెట్‌మిక్స్‌తో పూడ్చి వేయిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ ఎ.ఆనంద్‌కుమార్‌గౌడ్ అన్నారు. బుధవారం స్థానిక 19, 41వ వార్డుల పరిధిలో కొనసాగుతున్న ఈ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వార్డుల్లో దెబ్బతిన్న రోడ్లను బాగు చేయిస్తున్నామన్నారు. ముఖ్యంగా వాహనదారులు, పాదచారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ షబ్బీర్‌అహ్మద్, కమిషనర్ డి.మహేశ్వర్ రెడ్డి, ఎంఈ యు.బస్వరాజ్, ఏఈ హరికృష్ణ, కాంగ్రెస్ నాయకుడు అంజద్‌అలీ పాల్గొన్నారు.

ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్వచ్ఛదనం-పచ్చదనం మూడోరోజున ప్రస్తుత వర్షాలకు రోడ్లపై ఎక్కడికక్కడ పడిన గుంతలను వెట్‌మిక్స్‌తో పూడ్చి వేయించారు. అలాగే వార్డు ఆఫీసర్ల ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది ఇంటింటికీ తిరిగి స్వచ్ఛదనం – పచ్చదనం పై అవగాహన కల్పించారు. కొన్ని చోట్ల గుంతలు తవ్వి మొక్కలు నాటారు. ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని 300 గజాలు పై కలిగిన ఇళ్లు, భవన సముదాయాల యజమానులకు నోటీసులు అందజేశారు. ఇక మున్సిపల్ కమిషనర్ డి.మహేశ్వర్‌రెడ్డి స్థానిక వీరన్నపేటలోని బస్తీ దవాఖానా, యూపీఎస్, హైస్కూల్ ఉన్నత పాఠశాలల పరిసరాలను పరిశీలించారు.



మండల కమిటీ ఎన్నిక

కోయిల్‌కొండ: శివ మాలాధారుల మండల కమిటీని కనాయపల్లిలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా శివకుమార్, అధ్యక్షుడిగా గంగాధర్, ఉపాధ్యక్షులుగా భీమయ్య, రమేష్, ప్రధానకార్యదర్శిగా యాదయ్య, కోశాధికారిగా రవి తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడారు. మాలాధారుల సంక్షేమం కోసం పాటుపడతామని వివరించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

మిడ్జిల్: మండల కేంద్రంలోని కేజీబీవీ వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న కేశంపేట్ మండల పరిధిలో చింతకుంటపల్లికి చెందిన మాద్గుల అశోక్ తీవ్రంగా గాయపడ్డారు. ఈ మేరకు ఎస్ఐ శివనాగేశ్వర్‌నాయుడు మాట్లాడుతూ అశోక్‌ను చికిత్స నిమిత్తం 108లో జడ్చర్ల ఆస్పత్రికి తరలించినట్లు వివరించారు. కాగా పరిస్థితి విషమంగా ఉండడంతో మహబూబ్‌నగర్ ఆస్పత్రికి పంపించినట్లు పేర్కొన్నారు. కాగా పూర్తి వివరాలు తెలియలేదన్నారు. .

యువకుడు అదృశ్యం

జడ్చర్ల: స్థానిక పాతబజార్‌కు చెందిన మ్యాథం వెంకటేశ్ ఈనెల 3 నుంచి కనిపించకుండా పోయాడు. ఏఎస్ఐ నాగేశ్వర్‌రెడ్డి కథనం మేరకు.. పని చేసుకోవాలని తల్లిదండ్రులు వెంకటేశ్‌ను మందలించారు. దీంతో ఇంట్లో నుంచి అతడు వెళ్లి పోయాడు. జడ్చర్ల కొత్త బస్టాండ్‌లో ఉన్నట్లు కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి చెప్పాడు. వారు తీసుకువచ్చేందుకు అక్కడ కనిపించలేదు. ఫోన్ స్విచ్‌ఆఫ్ వచ్చింది. దీంతో అతడి సోదరుడు శేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ వివరించారు.

తల్లిపాల వారోత్సవాలు



మిడ్జిల్: పుట్టిన బిడ్డకు తల్లి పాలు తాగించడం ఎంతో మేలు చేస్తుందని సూపర్‌వైజర్ కల్పన అన్నారు. బుధవారం మంగళిగడ్డ తండాలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శి నాగేందర్‌రెడ్డి, పాఠశాల హెచ్‌ఎం దత్తాత్రేయ, రంగమ్మ, చంద్రకళ, మంజుల పాల్గొన్నారు.

డీజిల్ దొంగల ముఠా పరారు



మిడ్జిల్: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన డీజిల్ దొంగల ముఠా దేవరకొండలో.. డీజిల్ తీసేందుకు మంగళవారం రాత్రి రెక్కి నిర్వహిస్తుండగా అక్కడి పోలీసులు వెంబడించారు. దీంతో వారు మిడ్జిల్ మండల పరిధిలోని మున్ననూర్ వద్ద కారు వదిలిపెట్టి పరారు అయినట్లు ఎస్ఐ శివనాగేశ్వర్ నాయుడు తెలిపారు. కారును స్టేషన్‌కు తరలించారు.

బాలికలు చదువుపై దృష్టి పెట్టాలి



నవాబుపేట: బాలికలు చదువుపై దృష్టి పెట్టాలని ఎస్ఐ విక్రమ్ సూచించారు. బుధవారం యన్మన్‌గండ్ల జూనియర్ కళాశాలలో సురక్ష పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ విక్రమ్ మాట్లాడారు. సాధ్యమైనంత మేర ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. ప్రజలు ప్రభుత్వం ద్వారా అందించే ఉచిత న్యాయ సేవలు పొందాలని ఎస్ఐ విక్రమ్, జిల్లా డిఫెన్స్‌కౌన్సిల్ పుట్టపాగ రఘుపతి తెలిపారు. బుధవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో సూచనలు చేశారు. రాములు, జగదీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించాలి



కలెక్టరేట్‌లో చేనేత వస్త్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపై ఉందని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మార్కెట్ ట్రెండ్‌కు అనుగుణంగా చేనేత కార్మికులు వైవిధ్యమైన వస్త్రాలు ఉత్పత్తి చేయాలని సూచించారు. దేశ, విదేశాల్లో చేనేత వస్త్రాలకు మంచి ఆదరణ ఉందన్నారు. నారాయణపేట, గద్వాల, పోచంపల్లి చేనేత వస్త్రాలు ఎంతో ప్రసిద్ధి గాంచాయని గుర్తుచేశారు. ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి అమలుచేస్తున్న పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని దేవరకద్ర, అమిస్తాపూర్‌లో చేనేత కార్మికులు దుప్పట్లు తయారు చేస్తారని.. వాటి మార్కెటింగ్‌కు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం 8 మంది చేనేత కార్మికులను కలెక్టర్ శాలువాతో సత్కరించి, మెమోంటోలు అందజేశారు. అంతకుముందు చేనేత నడక నిర్వహించారు. అధికారులు, కార్మికులతో చేనేత ప్రతిజ్ఞ చేయించారు. వ్యాసరచన పోటీల విజేతలకు సర్టిఫికెట్లు, మెమోంటోలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో డీఈఓ రవీందర్, చేనేత, జౌళిశాఖ అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

ఆలయ భూమిని రక్షించాలని వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

చిన్నచింతకుంట: అప్పంపల్లి శివారులోని వేణుగోపాల స్వామి ఆలయ భూమిని రక్షించి.. స్వామి వారి పేరిటే పట్టా చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు బుధవారం కొకుంట్ల తహసీల్దార్ ఎల్లయ్యకు వినతిపత్రం అందజేశారు. గ్రామస్తులు శ్రీనివాస్‌రెడ్డి, సీతన్న మట్లాడారు. ఆలయానికి సర్వే నంబర్ 310 లో 2-27 ఎకరాల భూమి ఉందన్నారు. అట్టి భూమి నుంచి వచ్చే ఆదాయంతో ఏళ్లుగా పూజలు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారని తెలిపారు. కాగా సదరు భూమిని కొన్ని రోజుల క్రితం ఆలయ పూజారి కుటుంబికులు వెంకటగిరికి చెందిన కమల పార్థసారథిల పేరుమీద పట్టా చేశారన్నారు. కాగా వారు భూమిని అమ్మే ప్రయత్నం చేస్తున్నారన్నారని ఆరోపించారు. అధికారులు చర్యలు చేపట్టి భూమిని రక్షించాలన్నారు. మన్నెంగౌడ్, లక్ష్మీకాంత్‌రెడ్డి, మాధవరెడ్డి, వి.కృష్ణారెడ్డి, కుర్మన్న, దామోదర్‌రెడ్డి, నాగిరెడ్డి, సత్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి



రేడియం స్టిక్కర్‌ను అతికిస్తున్న అధికారులు

అడ్డాకుల: వాహనదారులు తప్పకుండా రోడ్డు నిబంధనలను పాటించాలని శాఖాపూర్ టోల్‌ప్లాజా ప్రాజెక్టు మేనేజర్ దీపా మాడియా పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బుధవారం ఆటోలు, స్కూల్ బస్ డ్రైవర్లకు శాఖాపూర్ టోల్‌ప్లాజా ఆపరేషన్స్ మేనేజర్ సంతోష్ కుమార్, రూట్ ఆఫీసర్ తేజ స్వరూప్ ఆధ్వర్యంలో.. రోడ్డు నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహింపజేశారు. ఈ సందర్భంగా ఆటోలు, స్కూల్ బస్సులకు రూట్ ఆఫీసర్ తేజ స్వరూప్ రేడియం స్టిక్కర్లను అతికించారు. రోడ్డు నిబంధనలను పాటించి ప్రమాదాల నివారణకు వాహనదారులు కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీనియర్ ఆఫీసర్ సురేందర్‌రెడ్డి, టోల్‌ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ



జిల్లాకేంద్రంలో నిరసన తెలుపుతున్న న్యాయవాదుల

స్టేషన్ మహబూబ్‌నగర్: జనగామలో న్యాయవాదులైన అమృతరావు, కవితలపై జరిగిన దాడికి నిరసనగా బుధవారం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో విధులు బహిష్కరించారు. జిల్లా కోర్టు ఎదుట పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. జిల్లా కోర్టు ప్రాంగణం నుంచి తెలంగాణ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రతినిత్యం ప్రజలతో సత్సంబంధాలు ఉన్నటువంటి న్యాయవాదులపై పోలీసులు ప్రవర్తించిన తీరు అత్యంత హేయమని న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి అన్నారు. బాధ్యులైన వారిపై విచారణ జరిపేలా న్యాయవాదుల రక్షణ చట్టం వెంటనే అమల్లో రావాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర న్యాయవాదుల మండలి సభ్యుడు జయకుమార్, మాజీ అధ్యక్షుడు చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి రామ్‌నాథ్‌గౌడ్, జాకీర్, ఉమామహేశ్వరి, గోపాల్, వెంకటరామ్ శర్మ, మల్లికార్జున్, శివకుమార్, వినోద్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల టౌన్: జనగామలో న్యాయవాదులు అమృత్‌రావు, కవితలపై సీఐ, ఎస్ఐల దాడికి నిరసనగా బుధవారం జడ్చర్ల కోర్టు న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జంగయ్య మాట్లాడారు. న్యాయవాదులపై దాడులు పెరిగిపోయాయని..రక్షణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. తిరుపతి, మాలిక్‌షాకీర్, ఆదిరెడ్డి, ఆర్.శ్రీనివాస్‌గౌడ్, రమేష్, రాములు, లక్ష్మీనారాయణ, ప్రశాంత్, కరీంలు పాల్గొన్నారు.